TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 107 | ఎడిటర్ : ఎం. రమేష్ | సోమవారం, మార్చి 18, 2024 | పేజీలు : 04 | వెల రూ. 5.00/-

# వికసిత ఆంధ్రప్రదేశ్ మా లక్ష్యం



● ప్రధాని నరేంద్ర మోదీ

**అమరావతి, మార్చి 17 (పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో అవినీతి సర్కారుకు చరమగీతం పాడాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఏపీ మంత్రులు అవినీతి, అక్రమాల్లో ఒకరిని మించి మరొకరు పోటీ పడుతున్నారన్నారు. తెదేపా, భాజపా, జనసేన కూటమి ఆధ్వర్యంలో బొప్పూడిలో నిర్వహించిన 'ప్రజాగళం' సభకు ప్రధాని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జగన్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ వేర్వేరు కాదని.. వీటిని ఒకే కుటుంబం నడుపుతోందని విమర్శించారు. "ప్రతి ఒక్కరూ ఓటు వేసే ముందు రెండు సంకల్పాలు తీసుకోవాలి. ఒకటి.. కేంద్రంలో ఎన్డీయే సర్కారును మూడోసారి స్థాపించటం, రెండోది.. రాష్ట్రంలో అవినీతి వైకాపా సర్కారుకు చరమగీతం పాడటం. ఐదేళ్లలో ఏపీ అభివృద్ధి కుంటుపడింది. దేశంతో పాటు, ఏపీ అభివృద్ధి కాంక్షించే వారంతా ముందుకొచ్చి ఎన్డీయేకు ఓటేయాలి. రాబోయే ఐదేళ్లు చాలా కీలకం. ఎన్డీయేతోనే రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం. ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగాన్ని గుర్తించి ఎన్డీయేకు ఓటు వేయాలి" "కోటప్ప కొండ దగ్గర బ్రహ్మ, విష్ణు మహేశ్వరుల ఆశీర్వాదం లభించినట్టు భావిస్తున్నా.. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చి దృఢమైన నిర్ణయాలు తీసుకోవాలి. ఈసారి ఎన్నికల ఫలితాలు జూన్ 4న రాబోతున్నాయి. అంటే ఎన్డీయే కూటమికి 400 పైచిలుకు సీట్లు వస్తాయని సూచనలా కనిపిస్తోంది. ప్రాంతీయ భావాలతో పాటు, జాతీయ భావాలను కలుపుకొని కూటమి ముందుకెళ్తుంది. ఇందులో భాగస్వాముల సంఖ్య పెరిగితే మరింత బలం పెరుగుతుంది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇద్దరూ చాలా కాలం పాటు ఆంధ్ర రాష్ట్ర వికాసానికి చేసిన కృషి, వారి పోరాటాన్ని గుర్తించాలి. ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాలి. అప్పుడే వికసిత ఆంధ్రప్రదేశ్ సాధ్యం" "ఇండియా కూటమిలోని పార్టీలు పరస్పరం విరుద్ధంగా మాట్లాడుతుంటాయి. కేరళలో కాంగ్రెస్, లెఫ్ట్ కూటమి పరస్పరం పోటీ పడతాయి. దిల్లీలో మాత్రం కలిసిపోతాయి. కాంగ్రెస్ ఇండియా కూటమి మిత్రులను వాడుకుని వదిలేస్తుంది. ఇండియా కూటమి అవసరాల కోసం ఏర్పాటైన స్వార్థపరుల బృందం. నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) శత జయంతి సందర్భంగా రూ.100 వెండి నాణెం విడుదల చేశాం. రాముడు, కృష్ణుడిని ఎన్టీఆర్.. తెలుగు సమాజంలో సజీవంగా ఉంచారు. ఆయన పోషించిన రాముడు, కృష్ణుడి పాత్రలు అజరామరం. తెలుగు వారికి కాంగ్రెస్ చేసిన అవమానంతోనే తెదేపా పుట్టింది. కాంగ్రెస్ను ఎన్టీఆర్ మట్టికరిపించారు. తెలుగువారి ముద్దుబిడ్డ పీవీ నరసింహారావుకు ఎన్డీయే ప్రభుత్వం.. 'భారత రత్న' ఇచ్చి గౌరవించింది" "ఎన్డీయే సర్కారులో ప్రతి ఒక్కరూ పేదల కోసం పనిచేస్తారు. ఆవాస్ యోజన కింద ఏపీలో 10 లక్షల ఇళ్లు ఇచ్చాం. జలజీవన్ మిషన్ కింద కోటి ఇళ్లకు తాగునీరు అందించాం. కిసాన్ సమ్మాన్ నిధితో పల్నాడు ప్రజలకు రూ.700 కోట్లు ఇచ్చాం. ఆయుష్మాన్ భారత్తో ఏపీలో 1.25 కోట్ల మందికి లబ్ధి జరిగింది. ఆంధ్రప్రదేశ్ ను ఎడ్యుకేషన్ హబ్ గా మార్చాం. విజయనగరం జిల్లాలో జాతీయ గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. విశాఖలో ఐఐఎం, ఐఐఈ, తిరుపతిలో ఐఐటీ, ఐసర్, మంగళగిరిలో ఎయిమ్స్ నిర్మించాం. పదేళ్లలో ఆంధ్రప్రదేశ్ యువత కోసం అనేక జాతీయ విద్యా సంస్థలు నెలకొల్పాం. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకే ఇవి స్థాపించాం. వచ్చే ఐదేళ్లు డబుల్ ఇంజిన్ సర్కారుకే అవకాశం ఇవ్వండి. ఏపీలో నీలి విప్లవానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. మహిళలు, యువతకు కొత్త అవకాశాల సృష్టికి ప్రణాళికలు ఏర్పడుతాయి" అని మోదీ అన్నారు.





# టార్గెట్

3

## కెసిఆర్...కుటుంబం

విమర్శలకు పదును పెడుతున్న విపక్షం
బిఆర్ఎస్ పతనమే ఎన్నికల ఎజెండా


## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746

## ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

A.P. OPEN SCHOOL SOCIETY

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

### DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ప్రతి సోమవారం నిర్వహించే “స్పందన” కార్యక్రమం రద్దు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన

**కర్నూలు, మార్చి 17 (పీపుల్స్ మోటివేషన్):-**

సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున “స్పందన” కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో, డివిజన్ స్థాయిలో,మున్సిపాలిటీ పరిధిలో, మండల స్థాయిలో కూడ స్పందన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించగలరని కలెక్టర్ ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# 10.80 లక్షలు సీజ్ చేసిన పోలీసులు




**నంద్యాల/ బ్రాహ్మణకోట్కూర్, మార్చి 17 (పీపుల్స్ మోటివేషన్):-**

బ్రాహ్మణకోట్కూర్ పోలీస్ స్టేషన్ కోళ్లబాపురం చెక్ పోస్ట్ లో 10 లక్షల 80వేలును పట్టుకున్న పోలీసులు. నరసింహులు అనే వ్యక్తి బోలేరో వాహనంలో తరలిస్తుండగా నగదును పట్టుకున్న పోలీసులు. సరైన పత్రాలు లేక పోవడంతో నగదును సీజ్ చేసిన పోలీసులు.

# నీటి పరిష్కారానికి మార్గం చూడండి





**నందికొట్కూరు, మార్చి 17 (పీపుల్స్ మోటివేషన్):-**

చెరుకు చెర్ల గ్రామంలో గత వారం రోజులుగా నీటి ఇబ్బంది ఏర్పడినది గ్రామంలోని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు గ్రామానికి మిడతల దగ్గరలో ఉన్నటువంటి వాటర్ ట్యాంకు నుంచి నీరు సరఫరా చేయడం లేదు అలాగే గ్రామంలో పబ్లిక్ ట్యాప్ లను ఏర్పాటు చేశారు. కానీ ఎటువంటి కనెక్షన్ ని అనుసంధానం చేయలేదు. ఇది జరిగి కూడా సుమారుగా ఆరు నెలలు అవుతుంది. అయినా గ్రామంలో ఉన్నటువంటి పిఎస్ కి మరియు మండలాధికారి కి తెలియజేయడం జరిగింది. ప్రతి గ్రామసభనందు సమస్యను పరిష్కరిస్తాము అంటున్నారు తప్ప సమస్యను పరిష్కరించడం లేదు మరి ప్రజలయితే నీటితో చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు దయచేసి నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

# రేపటి నుంచి టెన్త్ ఎగ్జామ్.. లిఫ్ట్ అడిగితే విద్యార్థులకు సాయం చేయండి

**శ్రీరంగాపూర్ /వనపర్తి, మార్చి 17 (పీపుల్స్ మోటివేషన్):-**



రేపటి నుంచి టెన్త్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఉదయం 9:30 నుంచి 12:30 వరకు పరీక్ష నిర్వహణ ఉంటుంది. నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరు. కాబట్టి కాంగ్రెస్ నాయకులు సోప్పరి రమేష్ శ్రీరంగాపూర్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాట్లాడుతూ.. వాహనదారులకు ఎవరైనా విద్యార్థులు లిఫ్ట్ అడిగితే దయచేసి వారికి లిఫ్ట్ ఇచ్చి సమయానికి పరీక్ష కేంద్రానికి చేర్చాలని కోరారు.

# ప్రాణ స్నేహితునికి మేమున్నాం అంటూ చేయూత





- బాల్య మిత్రులందరు కలసి 3 లక్షలు రూపాయలు ఆర్థిక సహాయం

**వనపర్తి, మార్చి 17 (పీపుల్స్ మోటివేషన్) :-**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం యాపర్ల గ్రామాల్లో ఉండే కురుమూర్తి అనే బాల్య మిత్రుడు అనారోగ్యం కారణంగా అతని కూతురికి పెళ్లి చేయడానికి బాల్య మిత్రులందరు కలసి 3 లక్షలు రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. మిత్ర బృందం అందరు గాంధీ హై స్కూల్ కొల్లాపూర్ లో చదువుకున్నారు. ఇందులో భాగంగా జగదీష్ సీఐ - గచ్చిబోలి,ప్రభాకర్ ఏఓ,సురేష్ హెచ్ సి వెంకటరమణ రెడ్డి,గాండ్ల శంకర్,డాక్టర్ భీమా నాయక్ మరియు మిగతా మిత్రులు 1987 10 క్లాస్ బ్యాచ్ గాంధీ హై స్కూల్ వారు ఆర్థిక సహాయం అందిచారు. ఇది తెలుసుకున్న గ్రామ పెద్దలు వారి టెన్త్ క్లాస్ స్నేహితుడు ఇబ్బందుల్లో ఉన్నాడనే విషయాన్ని తెలుసుకొని కూతురు వివాహానికి 3 లక్షలు సహాయం చేయడం ఎంతో గర్వించే విషయమని...1987 గాంధీ హై స్కూల్ చదివిన బ్యాచ్ మిత్ర బృందాన్ని గ్రామస్తులు అభినందించారు.

# బలిజల ఆత్మీయ సమావేశం సక్సెస్

- బలిజ సామాజిక వర్గానికి అండగా నిలబడే పార్టీలకే వచ్చే ఎన్నికల్లో మద్దతు తెలుపుతాం
- బలిజలకు రాజకీయంగా సీట్లు ఇవ్వకపోవడం ఏమిటో తెలియడం లేదని వాపోయిన బలిజ పెద్దలు
- ఓటుకు నోటు అమ్ముడు పోకుండా నిస్వార్థంగా ఎన్నికల్లో రాజకీయ నాయకులను ఎన్నుకుంటామని తీర్మానం
- బలిజలను విస్మరించే పార్టీలకు చరమగీతం పాడుతాం
- ఆత్మీయ సమావేశంలో శెట్టి విజయకుమార్, దాసరి రాము

**ఆళ్లగడ్డ, మార్చి 17 (పీపుల్స్ మోటివేషన్):-**



అహోబిళం శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలోని శ్రీకృష్ణదేవరాయ కాపు, బలిజ నిత్య అన్నదాన సత్రంలో ఆదివారం చేపట్టిన బలిజ ఆత్మీయ సమావేశం సక్సెస్ అయ్యింది. ఈ మేరకు బలిజ ఆత్మీయ సమావేశాన్ని సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్, ముఖ్య అతిధిగా బలిజ పెద్దలు దాసరి రాము హాజరై నిర్వహించారు. అంతక ముందు శ్రీ లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి పల్లకోత్సవం కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం జరిగిన ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడారు. ఇక్కడకు విచ్చేసిన బలిజ బంధువులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈసారి ఓట్లకు నోట్లకు అమ్ముడు పోకుండా ఈసారి ఎంత డబ్బు ఇచ్చినా కూడా మన కులానికి అండగా ఏ పార్టీ నిలబడుతుందో అలాంటి పార్టీలకే మద్దతు తెలపాలని తీర్మానం చేశారు. బలిజలు ఈ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్నారన్నారు. బలిజలకు వెన్నుదన్నుగా నిలబడే పార్టీకే ఓటు వేయాలని, డబ్బుకు అమ్ముడుపోరాదన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా అహోబిళంలో మన సత్యం అధ్యక్షులు శెట్టి విజయకుమార్ అహోబిళం లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాయలసీమలో అనేకచోట్ల ఎమ్మెల్యే, ఎంపీలుగా చేసిన వారు బలిజలను విస్మరించారన్నారు. నేడు రాయలసీమ నాలుగు జిల్లాలు, అలాగే నెల్లూరు తదితర జిల్లాల్లో బలిజ కమ్యూనిటీ ఎక్కువగా ఉన్నా ప్రధాన పార్టీలు సీట్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. రాయలసీమలో ఎందుకు సీట్లు ఇవ్వలేదో చెప్పాలన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అధిక సంఖ్యలో కాపు, బలిజలు ఉన్నా ఎందుకు వారికి అసెంబ్లీ ఎంపీ టికెట్లు ఇవ్వడం లేదో చెప్పాలని పార్టీల అధినేతలను డిమాండ్ చేశారు. రూ.50 కోట్లు ఉంటేనే అసెంబ్లీ టికెట్ ఇస్తాం లేకుంటే లేదు అనే ధోరణి కొన్ని పార్టీల్లో కొనసాగుతుందన్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. బలిజలందరూ ఒకేతాటిపై ఉండాలని, బలిజ సామాజికవర్గానికి అండగా నిలబడే పార్టీలకే మద్దతు ఉంటుందన్నారు. ఇప్పటికే రాష్ట్రం అప్పుల పాలయ్యిందని, మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు బలిజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మనం ఎన్నుకునే నాయకుడి చేతిలోనే రాష్ట్ర, ప్రజల భవిష్యత్ ఉంటుందని, అలాంటప్పుడే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు సంజీవ రాయుడు,నల్లగట్ల బాలుడు,న్యాయవాది సుబ్బరామిరెడ్డి, సిద్ధి సత్యం వీరయ్య,అంగం శివ రాయల్(జర్నలిస్ట్), ఉయ్యాలవాడ నరసింహులు, ఆకుల సుబ్బయ్య సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# డోలాహకరణ వేడుకలో పాల్గొన్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

- ఏఐపిసీ కోఆర్డినేటర్,వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు.
- ఎం. రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు శ్రీరంగాపూర్ జడ్పిటిసి సభ్యులు





**శ్రీరంగాపూర్/ వనపర్తి, మార్చి 17 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని కుమ్మరి విష్ణు కూతురి డోలాహరణ వేడుక లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఏఐపిసి కోఆర్డినేటర్, ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు శ్రీరంగాపూర్ జెడ్పిటిసి సభ్యులు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.గోవిందు, ఉపాధ్యక్షులు విష్ణు, రామచంద్ర, మండల రైతు కమిటీ అధ్యక్షుడు పి.రాములు, సోప్పరి రమేష్ సోషల్ మీడియా, తిరుపతయ్య, గంగన్న, సురేష్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు – సిఐ

**బేతంచేర్ల, మార్చి 17 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎన్నికల కోడ్ నిబంధనలు, నియమాలను ప్రజలు,ఆయా పార్టీల నాయకులు ,కార్యకర్తలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ జి. ప్రియతమ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ ఎన్నికల సందర్భంగా జిల్లాలో 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నందున ఎటువంటి సభలు, సమావేశాలు,ఊరేగింపులు నిర్వహించాలన్న పోలీస్ ల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అలాగే మండలంలో ఊరేగింపుల నందు ఎటువంటి డి జె లకు అనుమతి లేదని తెలిపారు. ఊరేగింపులలో ఎవరైనా డి జె లు వినియోగించిన సంభందిత వాహనాల యజమానుల పై,నిర్వహణ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ ల సూచనలను ప్రతి ఒక్కరు పాటించవలేనని కోరారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

సోమవారం । మార్చి । 18 । 2024

జనరల్ న్యూస్ 03

# కరెంట్ షాక్‌తో ట్రాన్స్ఫార్మర్స్ బాగు చేసే యువకుడు మృతి





- పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, మార్చి 17 (పీపుల్స్ మోటివేషన్) :-

వనపర్తి పట్టణం 16 వార్డు కు చెందిన ఖలీల్ వనపర్తి పట్టణ శివారు లోని విద్యుత్ ఉపకేంద్రాల్లో ట్రాన్స్ఫార్మర్లు మరమ్మతులు చేసే విభాగంలో గత కొంతకాలంగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం సెలవు దినం కావడంతో లైన్మెన్ అనిల్ వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో ఒక రైతు ట్రాన్స్ఫార్మర్ పనిచేయడం లేదని బాగు చేయాలని ఖలీల్ ను తీసుకువెళ్లాడు.ట్రాన్స్ఫార్మర్స్ బాగు చేయడానికి వెళ్లిన ఖలీల్ కరెంట్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మృతదేహం జిల్లా ఆస్పత్రికి చేరుకున్నదని తెలుసుకొని వెంటనే జిల్లా ఆస్పత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదానికి జరిగిన కారణాలు అడిగి తెలుసుకున్నారు.ఖలీల్ కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున అందజేయాల్సిన సహాయ సహకరాలు పూర్తిస్థాయిలో అందించాలని అధికారులకు సూచించారు. మృతుడి కుటుంబానికి తను ఎల్లవేళల అండగా ఉంటారని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ పరామర్శలో వనపర్తి పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టార్గెట్ కెసిఆర్...కుటుంబం





**విమర్శలకు పదును పెడుతున్న విపక్షం**
**బిఆర్ఎస్ పతనమే ఎన్నికల ఎజెండా**

హైదరాబాద్,మార్చి18(ఆర్ఎన్ఎ):

తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో ఇప్పుడు బిఆర్ఎస్‌ను అణచివేసే ప్రక్రియ మొదలయ్యింది. బిఆర్ఎస్‌ను అణచివేయడం బిజెపి, కాంగ్రెస్‌లకు అవసరం. గతంలో కెసిఆర్ అనుసరించిన విధానామే ఇది. ఇందులో కొత్తదనం ఏమీలేదు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, భ్రమలను కల్పించిన పాపానికి కెసిఆర్ అధికారం కోల్పోయారు. తెలంగాణ సెంటిమెంట్‌ను ఉపయోగించుకుని పదేళ్ల పాలనలో కెసిఆర్ దగా చేశారు. ఈ క్రమంలో కెసిఆర్ టార్గెట్‌గా విపక్షాలు గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఏకమయ్యాయి. ఓటమి తరవాత కూడా ఆత్మపరిశీలన చేసకోవడంలో కెసిఆర్, ఆయన పార్టీ నేతలు విఫలం అయ్యారు. అందుకే ఇప్పుడు అంతా కెసిఆర్, ఆయన కుటుంబం లక్ష్యంగా విమర్శల దాడులకు పదును పెడుతున్నాయి. ఈ క్రమంలో నేతలంతా కారు దిగుతున్నారు. ఒక్కొక్కరే అధికార పార్టీకి దగ్గరవుతున్నారు. తాజా రాజకీయాల్లో అధికారం ఎటువుంటే అటు బయలుదేరడం నేతలు అలవాటు చేసుకున్నారు. ఇకపోతే కవిత అరెస్ట్‌పై గగ్గోలు పెడుతున్న నేతలు గతంలో చేసిన పాపాలు గుర్తుకు తెచ్చుకోవాలి. లిక్కర్ కేసులో అడ్డంగా దొరికి బుక్ అయిన కవితను అరెస్ట్ చేస్తే కెటిఆర్ ఫ్రస్టేషన్ ఫీలవుతున్నారు. 10 ఏళ్ళు అధికారం అడ్డం పెట్టుకొని ఎంతమందిపై కేసులు పెట్టించారో గుర్తుకు తెచ్చుకోవాలి. నేటి సిఎం రేవంత్ రెడ్డిని కూతురు పెళ్లిఇ కూడా చేయలేని దుస్థితికి తీసుకుని వచ్చారు. జైలులో ఉండేలా చేశారు. అలాగే ఎంతమందిని అక్రమంగా జైల్లో పెట్టించారో గుర్తులేదా అన్న విమర్శలు ఇప్పుడు ప్రజల నుంచే వస్తున్నాయి. వాళ్ల భార్య పిల్లల ఉసురు తలగదా అని అంటున్నారు. నేరెళ్ల బాదితులని అడుగు, రాజా సింగ్ ని అడుగు, రైతులని అడుగు, తీన్ మార్ మల్లయ్యని అడుగు, మానేర్ నిర్వాసితులని అడుగు, మల్లన్న సాగర్ బాదితులని అర్ధరాత్రి 300 మంది పోలీస్‌లతతో దాడికి దిగినప్పుడు గాయ పడ్డ వారిని అడుగు బాద అంటే ఏమిటో అని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. అక్రమ కేసులు అంటే ఏమిటో చెబుతారు. కవితపై పెట్టిన కేసు తప్పుడు కేసు కాదు అని అందరికీతెలుసు. పదేళ్లలో ఉద్యమకారులను దూరం పెట్టారు. స్వీయ అస్థిత్వం, స్వపరిపాలన కోసం తెలంగాణ ప్రజలు ఉద్యమిస్తే.. దానిని హైజాక్ చేసిందెవరో ప్రజలకు తెలియనిది కాదు. ఇప్పుడీ వ్యవహారమంతా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నిజానికి ఉద్యమనేతగా ఉన్న కేసీఆర్ గౌరవంగా ఉండకుండా కేవలం రాజకీయాల కోసం నిర్ణయాలు తీసుకున్న కారణంగా ప్రజల్లో చులకన అయ్యారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పనిచేస్తున్న వారిని పక్కన పెట్టిన కెసిఆర్‌ను గద్దెదించాలని కాంగ్రెస్, బిజెపిలు చేసిన పోరాటాల కారణంగానే బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అయినా ఆ పార్టీలో ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. కేవలం పరనిందతో కాలక్షేపం చేస్తున్నారు. అధికార పార్టీని దుమ్మెత్తి పోయడంలో హరీష్ రావు, కెటిఆర్, కెసిఆర్‌లు ముందున్నారు. ప్రతిష్టాత్మకంగా చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపైనా, డొల్లతనంపైనా మాట్లాడడం లేదు. ఆత్మగౌరవం, స్వయంపాలన కోసం ఉద్యమించి సాధించుకున్న తెలంగాణను తమ స్వప్రయోజనాల కోసం కెసిఆర్ వాడుకున్నారు.ఈ క్రమంలోనే కెసిఆర్‌ను గద్దె దించాలని, కుటుంబ పాలనను పక్కన పెట్టాలన్న నినాదంతో కాంగ్రెస్, బిజెపిలు పోరాడాయి. గత పదేళ్ల కాలంలో కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో ఉండరన్న విషయం తేలిపో యింది. సమస్యలపై ప్రస్తావిస్తే దాటవేతలు లేదా విమర్శలు ఎక్కువయ్యాయి. తెలంగాణ ఏర్పడ్డది మొదలు ప్రజల పక్షాలన నిలిచి పనులు చేసుకుంటూ పోతే ఇవాళ టిఆర్ఎస్ ఇంతగా నష్టపోయేది కాదు. ప్రజలను పట్టించుకుని ఉంటే తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన నేతగా కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. అలాగే ఆ పార్టీని ప్రజలు విస్మరించేవారూ కాదు. కానీ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. అధికారం చేజారక ఇప్పుడు సెంటిమెంట్‌ను రెచ్చగొడితే ఓట్లు రాలే పరిస్థితి లేదు. ఆరు దశాబ్దాల వివక్ష కారణంగా దెబ్బతిన్న తెలంగాణ ప్రాంతానికి నూతన దిశానిర్దేశం చేయడానికి, చరిత్రలో ఒక విశిష్ట నాయకుడిగా నిలవడానికి వచ్చిన అవకాశాలను కెసిఆర్ తనకు తానుగా చేజార్చుకున్నారని గుర్తించాలి. ఎందరో బలిదానాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా, ఆ విజయం తనదేనని కెసిఆర్ అన్నా ఎవరుకూడా పెద్దగా అభ్యంతరం చెప్పలేదు. ఒక ఆశయం కోసం సుదీర్ఘపోరాటం జరిపి, దాని విజయాన్ని ప్రజలకు అందించడంలో కెసిఆర్ పూర్తిగా విఫలం అయ్యారని అనడంలో సందేహం లేదు. సిఎం అయిన తరవాత అధికారాన్ని సంఖ్యాబలాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రజలకు పింఛన్లు, తాయిలాలు ఇస్తూ సాదాసీదా నాయకుడిగా మిగిలిపోయారు. ప్రజలు ఇలాంటి పందారాలను కోరుకోలేదు. పనులు చేయాలని చూశారు. హామీలను అమలు చేసి కొత్త తెలంగాణకు దారులు వేయాలని చూశారు. నీటిపారుదల, ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఆయన చర్యలు తీసుకున్నట్లు కనిపించారు తప్ప ఎలాంటి పురోగతి లేదని తేలింది.అందుకే ఇప్పుడు కెసిఆర్ అవినీతిపై ఎందుకనో పెద్దగా ప్రజల్లో స్పందన కనిపించడంలేదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం ఆయన కులవృత్తుల కు ఆర్థిక సాయం అందించినా అది ఓట్ల కోసం చేస్తున్న ప్రయత్నంగా మిగిలింది. ఓటుకునోటు పథకాలు అమలవు తున్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడింది. చెరువుల పూడికతీత అంతా ప్రచారంగా సాగింది. మిషన్ భగీరథ కూడా అంతే. ఇలాంటి వాటి ద్వారా లబ్ది పొందాలనుకున్నప్పుడు పటిష్టంగా కార్యక్రమాలు అమలుచేసి ఉంటే బాగండేది. అవేవీ చేయకుండా కేవలం ఎదుటి వారిని తిటటడం ఇప్పుడు రాజకీయ ప్రచారంగా మారింది. అటు విపక్షాలు కూడా ఇదే పనిలో ఉన్నాయి. ఈ క్రమంలో కవితను అరెస్ట్ చేసినా ప్రజల్లో ఆందోళన కానరావడం లేదు.

## నంద్యాల జిల్లాలో కరాటే పోటీలు




డోన్, మార్చి 17(పీపుల్స్ మోటివేషన్):-

డోన్ పట్టణంలోని చాందిని ఫంక్షన్ హాల్ నందు ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాల కరాటే పోటీలు స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డోన్ సివిల్ కోర్టు జడ్జి రాహుల్ అంబేద్కర్, మున్సిపల్ చైర్మన్ సప్తశైలా రాజేష్, లీడింగ్ లాయర్ నాగభూషణ్ రెడ్డి, స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ గౌస్ టెక్నికల్ డైరెక్టర్ ఆరిఫ్ హుస్సేన్ విచ్చేశారు.కర్నూలు నంద్యాల జిల్లాల నుంచి పలువురు కరాటే క్రీడాకారులుపాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలు త్వరలో రాష్ట్రస్థాయిలో జరగబోయే కరాటే పోటీలకు ఎంపికైనట్టు నిర్వాహకులు కరాటే రమణ తెలిపారు. త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా పాల్గొని మంచి పేరు తీసుకురావాలని కోరారు. క్రీడాకారులకు కేవీఎస్ హాస్పిటల్ యాజమాన్యం వసుమతి అమ్మ, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ దీపిక, డాక్టర్ హసీనా, భోజన వసతిని కల్పించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తల్లిదండ్రులు జగదీష్, చిన్న, వెంకటేష్ జనార్ధన్, మునాఫ్, సిద్ధూ, టీ మేనేజర్ బాబా పాల్గొన్నారు.

## బ్రిడ్జి మరమత్తులకు లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన విరుపాక్షి



ఆలూరు, మార్చి 17 (పీపుల్స్ మోటివేషన్):-

ఆలూరు మండలం హత్తి బెల్లగల్లు గ్రామానికి అగ్రహారం గ్రామానికి మధ్యన ఉన్న రోడ్డు బిర్జి ఆస్తవ్యస్తంగా మారినది ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బందికర పరిస్థితిలో ఉండగా గ్రామ ప్రజలు వైసీపీ నాయకులు తమకు ఉన్నటువంటి ఇబ్బందిని వైసిపి ఆలూరు ఇన్చార్జి వీరు పక్షి వివరించగా బ్రిడ్జి రోడ్డు మరమ్మత్తులకు ఆయన ఆదివారం గ్రామ ప్రజలకు మరియు వైసీపీ నాయకులకు లక్ష రూపాయలు అందజేయడం జరిగినది.

## ఎన్నికల సమయంలో పోలీసులు ఏ విధంగా ఉండాలని సూచనలను ఇచ్చిన సిఐ శ్రీనివాసులు

- ఎన్నికల సమయంలో గొడవలు సృష్టించే వారిపై నిగా ఉంచండి



దేవనకొండ, మార్చి 17 (పీపుల్స్ మోటివేషన్):-

ఎన్నికల సమయంలో గ్రామాల్లో గొడవలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తప్పవని సి ఐ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం పోలీస్ సిబ్బందితో సమావేశం ఏర్పరిచి అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదని ముఖ్యంగా ఆ సాంఘిక కార్యకలాపాలు కు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు మట్కా మద్యం పేకాటకు గ్రామ ప్రజలు దూరంగా ఉండాలని గొడవలు సృష్టిస్తే రౌడీ సీట్ ఓపెన్ చేసి గ్రామ బహిష్కరణ చేస్తామని గ్రామంలో ఎవరైనా ఆ సాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఎండి హుస్సేన్ హెడ్ కానిస్టేబుల్స్ భాస్కర్ చెన్నయ్య రాజు కానిస్టేబుల్స్ దస్తగిరి మహేష్, ఈశ్వర్, రంగన్న, నాయక్,వెంకట శివుడు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



## శరవేగంగా ఒసేయ్ అరుంధతి నిర్మాణం



వెన్నెల కిషోర్, కమల్ కామరాజు, మోనికా చౌహాన్ ప్రధాన పాత్రల్లో రూపొందుతోన్న చిత్రం 'ఒసేయ్ అరుంధతి' విక్రాంత్ కుమార్ దర్శకత్వంలో గూడూరు ప్రణయ్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు. ఈ విషయం తెలుపుతూ ఓ పోస్టర్ కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత గూడూరు ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ.. కమల్ కామరాజు, వెన్నెల కిషోర్, మోనికలతో ఫ్యామిలీ కామెడీ థ్రిల్లర్‌గా 'ఒసేయ్ అరుంధతి' సినిమాను నిర్మిస్తుండటం ఆనందంగా ఉంది. సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపారు. చిత్ర దర్శకుడు విక్రాంత్ కుమార్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఇల్లాలు అరుంధతి.. తన పిల్లాడితో పాటు ఇంటి బాధ్యతలను చూసుకుంటూ ఉంటుంది. ఓసారి సత్యనారాయణ స్వామి వత్రం చేయాలని అనుకుంటుంది. అయితే అనుకోకుండా అరుంధతికి ఓ సమస్య వస్తుంది. ఆ సమస్య నుంచి తనని తాను కాపాడుకుంటూ ఇంటి పరువును ఎలా కాపాడుకుంటుందనేదే 'ఒసేయ్ అరుంధతి' సినిమా. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో పాటు కామెడీ ప్రధానంగా సాగే చిత్రమిది. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం. నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.

## ఉస్తాద్ భగత్ సింగ్‌పై ఆసక్తికర పోస్ట్

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా హరీశ్ శంకర్ రూపొందిస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రాన్ని రెండేళ్ల క్రితమే ప్రకటించారు. అయితే దీనిపై అప్‌డేట్ వచ్చి చాలా రోజులు కావడంతో రకరకాల రూమర్స్ వినిపించాయి. తాజాగా వాటికి చెక్ పెడుతూ నిర్మాణ సంస్థ ఫ్యాన్స్‌లో జోష్ పెంచేలా ఓ పోస్ట్ పెట్టింది. 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి మీరు ఊహించని అప్‌డేట్ రానుంది. సిద్ధంగా ఉండండి' అని పేర్కొంది. చాలా రోజుల తర్వాత ఈ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్ వస్తుందని తెలియడంతో ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు. 'టీజర్ ఉంటుందా', 'కొత్త పోస్టర్ విడుదల చేస్తారా' అని రకరకాల కామెంట్స్ పెడుతున్నారు. దీనికి హరీశ్ శంకర్ కూడా రిప్లై ఇస్తూ 'నేనూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నా' అని అన్నారు. పవన్ కల్యాణ్ పోలీస్ అధికారిగా కనిపించనున్న ఈ చిత్రంలో ఆయన సరసన శ్రీలీల నటిస్తున్నారు. 'గబ్బర్ సింగ్' తర్వాత పవన్-హరీశ్ శంకర్ కాంబోలో వస్తోన్న పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ కావడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల హరీశ్ శంకర్ ఓ ఇంటర్వ్యూలో పవన్‌కల్యాణ్ గురించి మాట్లాడుతూ.. 'గబ్బర్ సింగ్' సమయంలో ఆయన ఎంత ఎనర్జీతో ఉన్నారో.. ఇప్పటికీ అదే ఎనర్జీతో ఉన్నారు. సినిమా అంచనాలకు మించి ఉంటుంది' అన్నారు. దీంతో ప్రేక్షకుల ఆసక్తి రెట్టింపు అయింది.



## కల్కితో తెలుగులోకి దీపిక ఎంట్రీ

టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తోన్న బాలీవుడ్ భామల్లో దీపికా పదుకొణె ఒకరు. ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న 'కల్కి 2898 ఏడీ'లో ఆమె హీరోయిన్‌గా ఎంపికైన సంగతి తెలిసిందే. వాస్తవానికి దీపికా కొన్నాళ్ల క్రితమే ఇక్కడి వారిని అలరించాల్సి ఉంది. కానీ, వీలుపడలేదు. ఆ ఎ÷-లాష్‌బ్యాక్ ఏంటంటే.. 'ప్రేమించుకుందాం రా', 'బావగారూ బాగున్నారా', 'టక్కరి దొంగ', 'శంకర్‌దాదా ఎంబీబీఎస్' తదితర చిత్రాలతో మెప్పించిన దర్శకుడు జయంత్ సి. పరాన్జీ. రణ్‌దీప్, మృదుల జంటగా ఆయన 'లవ్ 4 ఎవర్' చిత్రాన్ని రూపొందించారు. అందులోని ప్రత్యేక గీతంలో దీపికా నటించారు. కారణం తెలియదుగానీ ఆ సినిమా విడుదల కాలేదు. తెలుగు ప్రేక్షకులకు 'హాయ్' చెప్పే అవకాశాన్ని అప్పుడు మిస్సైన ఆమె ఇప్పుడు సిద్ధంగా ఉన్నారు. 'కల్కి 2898ఏడీ' చిత్రం మే 9న విడుదల కానుంది. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో భారీ బడ్జెట్‌తో దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాను కూడా ఈ ప్రాజెక్టులో భాగమైనట్లు రాజేంద్ర ప్రసాద్ ఓ ఈవెంట్‌లో తెలిపారు. మహాభారతంతో మొదలై క్రీస్తుశకం 2898లో పూర్తయ్యే కథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు ప్రకటించి సినీ ప్రియుల్లో అంచనాలు రెట్టింపు చేశారు డైరెక్టర్. కన్నడ చిత్రం 'ఐశ్వర్య'తో తెరంగేట్రం చేసిన దీపికా 'ఓం శాంతి ఓం'తో బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. 'కాక్‌టైల్', 'రేస్ 2', 'చెన్నై ఎక్స్‌ప్రెస్', 'బాజీరావ్ మస్తానీ', 'పఠాన్' వంటి చిత్రాల్లో వైవిధ్య పాత్రలు పోషించి మెప్పించారు. 'బిల్లూ', 'దమ్ మారో దమ్', 'బాంబే టాకీస్', 'రాబ్తా', 'సర్కస్' సినిమాల్లోని స్పెషల్ సాంగ్స్‌లో నటించి అలరించారు. 'కల్కి'తోపాటు 'సింగం అగైన్'తో బిజీగా ఉన్నారామె. సింగం ఫ్రాంచైజీలో తెరకెక్కుతున్న మూడో సినిమా ఇది. అజయ్ దేవ్‌గణ్ హీరో. వ్యక్తిగతంగా దీపికా అభిమానులకు కొన్ని రోజుల క్రితం శుభవార్త చెప్పారు. తాను తల్లికాబోతున్నట్లు సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com